1వ పాఠం జూన్ 26-జూలై 2

# పనిలో నిమగ్నమైన మన జీవితాలకు అవసరమగు విశ్రాంతి

**సబ్బాతు మధ్యాహ్నము** **జూన్ 26**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : ఆది 2:1-3; యిర్మీయా 45:1-5; ద్వితియో 31:16; మార్కు 6:30-32; ఆది 4:1-12.**

**కంఠతవచనం : "యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది. అది సొమ్మసిల్లుచున్నది. జీవము గల దేవుని దర్శించుటకు నా హృదయమును, నా శరీరమును ఆనందముతో కేకలు వేయుచున్నవి" (కీర్తనలు 84:2).**

"సబ్బాతు ఆరంభమగుటకు కేవలము 2 గం।। మాత్రమే వ్యవధి ఉందని గడియారం వైపు చూస్తున్న మేరి గమనించింది. ఆ గదిలో ఆట వస్తువులు చెల్లాచెదరుగా పడి వున్నవి. వంటగదిలో అంట్లు చాలా వున్నవి. మేరీ మరియు జోష్ దంపతుల చిన్న కూతురు శారా జ్వరముతో మంచానపడి ఉంది. రేపటి విశ్రాంతి దిన కార్యక్రమాలకు హాజరయ్యే సభ్యులను ఆహ్వానించుటకు సహాయపడగలనని మేరీ అంగీకరించింది. అందుచేత మరుసటిరోజు ఉదయాన్నే మేరీ మరియు తన కుటుంబ సభ్యులు కనీసం 30 నిమిషాల ముందే ఆలయానికి చేరుకొనవలసియున్నారు. రేపటి దినమున నాకు కొంత ప్రశాంత సమయము దొరుకుతుందని ఆశించుచున్నాను" అని మేరీ తనలో తాను అనుకున్నది.

అదే సమయములో ఇంటి సరుకులు కొనడానికి వెళ్ళిన జోష్ వాహనములు మరియు ప్రజల రద్దీలో చిక్కుకొని యున్నాడు. అందరూ ఇదే సమయములో బజారుకు ఎందుకు రావాలి? అనే ఆలోచనలతో జోష్ ఉక్కిరి బిక్కిరై" ఈ జీవితమనకు విస్తారమైన పని మాత్రమే కాదు దానికి మించినది వేరొకటి ఉండి ఉంటుంది" అని తనలో తాను గొణుక్కున్నాడు.

మన జీవితాలు విస్తారమైన పని కలిగియున్నవి. పనులు చేసే చోటుకు వేగముగా వెళ్ళాలనుకోవడంతో పాటు వైద్యుని కలవాలి. స్కైప్ మరియు వాట్సాప్‌లో మాట్లాడాలి. పిల్లల విషయాలు తెలుసుకొనుటకు వారి పాఠశాలలకు వెళ్ళాలి వంటి ఎన్నో పనులు మనకు ఆనందాన్ని కలుగజేస్తాయి మరియు అందులో జీవిత విలువలు కనిపిస్తాయి. జీవితములో అతి ప్రాముఖ్యమైన విషయాలను మరచిపోకుండా జాగ్రత్త పడవలసిన అవసరము ఎంతైనా ఉంది.

విస్తారమైన పనులు కలిగిన ఈ జీవితములో విశ్రాంతిని మనము ఎట్లు కనుగొనగలము?

ఆదివారం జూన్ 27

## అలసిపోయిన మరియు ఓర్పు నశించిన (ఆది 2:1-3)

**భూమి మీద ఎవరూ అలసిపోకముందే ఎందువలన దేవుడు ఒక విశ్రాంతి దినమును ఏర్పాటు చేసెను? జవాబు కొరకు (ఆది 2:1–3 చదువుడి).**

మనుష్యులు విశ్రమించుటకు జ్ఞాపకముంచుకొనవలసినదిగా "సబ్బాతు" అనే ఒక ప్రత్యేకమైన దినమును దేవుడు ఏర్పరచెను. పని నుండి విశ్రమించి మనము జీవితమును అనుభవించే ఒక ప్రత్యేక సమయమది. ఒక వరముగా ఇవ్వబడిన పచ్చిక, గాలి, నీరు జంతువులు ప్రకృతి మరియు ఇతర జనులు వీటన్నిటిని బట్టి మనము దేవుని స్తుతించుటకు సబ్బాతు సమయము ఏర్పాటు చేయబడినది. ముఖ్యముగా దేవునిని మనము జ్ఞాపకము చేసుకొనుటకు ఈ సబ్బాతు సమయము ఉపయోగపడుతుంది. ప్రతి మంచి ఈవియు అనుగ్రహించువాడు ఆయనే.

అయితే ఆదామవ్వలు పాపము చేయుట వలన ఏదెను వనమును విడిచి వెళ్ళమని దేవుడు వారికిచెప్పెను. సబ్బాతు దినమున విశ్రమించమని దేవుడు మానవ జాతికిచ్చిన ఆహ్వానము ఆ సమయములో రద్దయిపోయినదా? లేదు. సబ్బాతు శాశ్వత కాలము నిలిచియుందని మానవులు తెలుసుకొనునట్లు భూమి మీద జీవము ప్రారంభమైన సమయము నుండి దేవుడు సబ్బాతును ఒక భాగము చేసెను. అందుచేత ప్రతి ఏడవ దినమున విశ్రమించమని దేవుని యొద్ద నుండి మనకు ఆహ్వానము వచ్చుచున్నది.

సమయము వృథా కాకుండా మనకు సహాయపడుటకు విజ్ఞాన శాస్త్రము ద్వారా ఎన్నో నూతన విషయాలను కనిపెట్టడం జరిగింది. అదే 200 సం॥ పూర్వము మనుష్యులు ఎంతో అలసిపోయి పనిచేయవలసి వచ్చెడిది. అవునా? అయితే నేడు మనలో అనేకమంది విశ్రమించుటకు సమయము సరిపోవడం లేదనే భావముతో జీవితాన్ని గడుపుచున్నాము. పని చేయునప్పుడు వేరే విషయాలలో సమయాన్ని గడుపుటకు ఇటు అటు తిరుగుతూ ఉంటాము. ఎంత పనిచేసినా చేయాల్సింది ఇంకా మిగిలే ఉంటుంది.

మనము తక్కువ సమయాన్ని నిద్రలో గడుపుతున్నట్లు కొన్ని అధ్యయనాలు చూపిస్తున్నవి. విచారకరమైన విషయమేమిటంటే అనేక మంది కాఫీ త్రాగుతూ మెళకువగా ఉండి పనిచేయుటకు ప్రయత్నిస్తూ ఉంటారు. మనకు ఇప్పుడు వేగముగా పనిచేయగలిగే సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్నెట్ సదుపాయాలున్నవి. అయినప్పటికి సమయము సరిపోవడం లేదనే భావము మనలో ఉన్నది.

**మార్కు 6:31; కీర్త 4:8; నిర్గమ 23:12; ద్వితియో 5:14; మత్త 11:28 చదువుడి. మనకు విశ్రాంతి అవసరమని ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి?**

మనకు విశ్రాంతి అవసరమని సృజించిన దేవునికి తెలుసు. మనము చేసే పని నుండి విరామము తీసుకొని నిద్రించుటకు దేవుడు రాత్రి సమయమును, సబ్బాతు దినాన్ని అనుగ్రహించెను. మన జీవితాలకు యేసుప్రభువై యున్నాడని అంగీకరించువారికి విశ్రాంతి కూడా భాగమని మీకు తెలుసా? సబ్బాతు ఒక ఆజ్ఞయైయుంది.

దేవుని ప్రణాళిక ప్రకారము విశ్రాంతిని అనుభవించుటకు ఏమి చేయగలము?

సోమవారం జూన్ 28

## మన వాహనము యొక్క పెట్రోల్ తొట్టి ఖాళీయైనపుడు

నేడు చాలామంది ప్రజలకు వారి దేహమునకు సరిపడునంత నిద్ర దొరుకుట లేదు. వారు చాలా అలసిపోయి, ఖాళీయైన పెట్రోలు టాంకులవలె హృదయాలుంటున్నాయి. ఇట్టి పరిస్థితులలో కూడా ఏదో విధముగా మన జీవితాలను ముందుకు తీసుకువెళ్లగలుగుచున్నాము. ఇప్పుడున్న కష్ట సమయాలలో మనము అలసిపోయి ఉన్నట్లయితే ఏమి సంభవిస్తుంది? తరచుగా నిరాశకు గురై బాధపడుతూ ఉంటాము. ఆ విధముగా ప్రవక్తయైన యిర్మీయాకు సహాయకుడైన బారూకు కూడా అనుభవించియున్నాడు.

యిర్మీయాకు దేవుని యొద్ద నుండి వచ్చు వర్తమానములను బారూకు వ్రాసేవాడు. బబులోనీయులు యెరూషలేమును నాశనము చేయుటకు సిద్ధపడుచున్న ఆఖరి సంవత్సరాలలో బారూకు అలసిపోయి విచారముగా ఉండేవాడు.

**యిర్మీయా 45:1-5 చదువుడి. బారూకు ఏ స్థితిలో ఉన్నాడని ఈ వాక్యాలు మనకు చెప్పుచున్నవి?**

దేవుని సింహాసనము నుండి బారూకునకు ఒక వర్తమానము వచ్చెను (యిర్మీయా 45:2) బారూకునకు పంపినట్లు దేవుడు నీకు కూడా ఒక వర్తమానము పంపినట్లయితే దానిని నీవెట్లు స్వీకరిస్తావు? యూదా రాజైన యెహోయాకీము ఏలుబడి యందు 4వ సం॥లో బారూకునకు దేవుడు ఒక వ్యక్తిగతమైన వర్తమానము పంపెను. సుమారు క్రీ॥పూ 605 లేక 604లో ఏమి సంభవించినదో యిర్మీయా 45:3లో చూడగలము. పెట్రోల్ టాంకు కాళీ అయినపుడు పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అట్టి పరిస్థితే అక్కడున్నది. ఎన్నో చెడు విషయాలు సంభవించాయి. ఇంకా తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొనవలసియుందనే వర్తమానము వారిని కృంగదీసింది. అందువలన బారూకు విచారముతో నిండియున్నాడు.

బారూకుకు దేవుడిచ్చిన జవాబేమిటి? యిర్మీయా 45:4,5 చదువుడి. బారూకు చాలా బాధపడ్డాడు. ఆవిధముగానే దేవుడు బాధపడినాడు. బారుకు అనుభవించిన బాధ కన్నా దేవుడు పొందిన బాధ చాలా లోతైనది. దేవుడు యెరూషలేమును నిర్మించాడు. త్వరలో దానిని బబులోనీయులు కూల్చివేయబోవుచున్నారు. ఒక ద్రాక్ష తోటను నాటినట్లు దేవుడు ఇశ్రాయేలును స్థాపించెను. (యెషయా 5:1-7) అయితే ఆయనకు ఇష్టము లేకపోయినను ఆయనకు వారు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుట వలన ఇప్పుడు యెరూషలేమును నాశనము చేయబోవుచున్నాడు. ఆ రీతిగా దేవుడు ప్రజలను రక్షించబోవుచున్నాడు.

అంతటి వినాశకరమైన పరిస్థితులలో కూడా దేవుడు బారూకును సంరక్షించబోవుచున్నట్లు ఒక నిరీక్షణను కలుగజేసెను.

**దేవుడు బారూకునకు ఇచ్చిన వాగ్దానము ద్వారా నీకు ఎటువంటి ఆదరణ మరియు నిరీక్షణ కలుగుచున్నది? మన జీవితాలలో కీడు సంభవించినను దేవుడు మనకు తోడై యున్నాడనే విషయాన్ని ఈ మాటలు మనకు ఏవిధముగా చూపిస్తున్నాయి?**

## మంగళవారం జూన్ 29

### విశ్రాంతిని గూర్చి పాతనిబంధన గ్రంథము ఏమి చెప్పచున్నది? (ద్వితియో31:16)

మనందరికి విశ్రాంతి అవసరము. అది నిజము. అందువలననే బైబిలంతయు ఈ భావమును గూర్చి మాట్లాడుచున్నది. మనము చేయుటకు దేవుడు పనిని అప్పగించెను. అయితే ప్రతి పనిలోను విశ్రాంతి కూడా భాగమైయుండాలని ఆయన కోరుచున్నాడు.

విశ్రాంతిని వివరించుటకు పాతనిబంధన గ్రంథములో అనేక క్రియా పదములు వాడబడెను. ఏడవదినమున దేవుడు విశ్రమించెను అని (ఆది 2:2,3 చూపిస్తుంది). విశ్రాంతికి సంబంధించి ఈ వాక్యాలలో వాడబడిన హీబ్రూ పదము. షబ్బాత్ అనగా పనిచేయకుండా ఉండుట, విశ్రాంతి తీసుకొనుట, సెలవు అనుభవించుట అనే భావములను సూచించుచున్నది. “షబ్బాత్” అనే పదము నిర్గమ 5:5లో కూడా వాడబడెను. “వారు తమ పనులను చేయకుండా తీరికగా ఉంటున్నారు” అని ఐగుప్తు రాజు మోషే మీద తన కోపమును వ్యక్తపరచెను. మోషే ఆజ్ఞ ప్రకారము షబ్బాత్ దినమందు తన ప్రజలు పని నుండి విశ్రమించెను.

దేవుడు 7వ దినమున విశ్రమించెను అని 4వ ఆజ్ఞ చెప్పుచున్నది. “విశ్రమించెను” అని చెప్పుటకు మరొక హీబ్రూ క్రియాపదము “నాఖ్” నిర్గమ 20:11; ద్వితియో 5:14 నాఖ్ అనే పదము యోబు 3:13లో విశ్రాంతి అని వ్రాయబడెను. అయితే సంఖ్యా కాండము 10:36లో నాఖ్ అనే పదమును ‘దాని స్థానములో ఉంచబడెను’ మరియు నిలిపివేయబడెను’ అనే భావముతో వాడబడెను. ఇశ్రాయేలీయుల యొక్క శిబిరములో పవిత్రపర్చబడిన మనుష్యులు మందసము లేక పరిశుద్ధ పెట్టెలో దేవుని యొక్క ధర్మశాస్త్రమును ఉంచిరి. (2రాజులు 2:15)లో ఏలియా ఆత్మ ఎలీషా మీద నిలిచియుందని వ్రాయబడెను.

విశ్రాంతికి సంబంధించి మరొక హీబ్రూ క్రియాపదము “షకత్” అనగా విశ్రమించుట, నిశ్శబ్దముగా ఉండుట అనే అర్థము నిచ్చుచున్నది. యెహోషువా అనేక యుద్ధములు చేసిన తరువాత దేశము యుద్ధము నుండి విశ్రమించెను అని యెహోషువా 11:23లో వ్రాయబడెను. “షకత్” అనగా నెమ్మది, శాంతము అని యెహోషువా మరియు న్యాయాధిపతులలో చూడగలము.

‘రాగా’ అనే క్రియా పదము విశ్రాంతి అనే అర్థమునిస్తుంది. ఇశ్రాయేలీయులు దేవునికి విధేయత చూపించనిచో వారిని శత్రువులు బంధీలుగా కొనిపోయి వారికి విశ్రాంతి లేకుండా చేయుదురు (ద్వితి 28:65) బబులోనులో ఇశ్రాయేలీయులకు నెమ్మది కలుగదని యిర్మియా 50:34లో వ్రాయబడెను.

**ద్వితి 31:16; 2సమూ 7:12 చదువుడి. ఈ వాక్యాలు ఏ విశ్రాంతిని గూర్చి**

మాట్లాడుచున్నవి?

మరణమునకు సాదృశ్యముగా ఈ వాక్యాలలో నిద్రించుట అనే మాట వాడబడెను? (2సమూ 7:12 ఈ హీబ్రూ క్రియాపదములు మనకేమి చూపించుచున్నవి? విశ్రాంతి అనునది సబ్బాతు మాత్రమే కాక మన దేహమునకు మనస్సులకు హృదయాలకు కూడా విశ్రాంతి అవసరమును సూచిస్తుంది.

బుధవారం జూన్ 30

## నూతన నిబంధనలో విశ్రాంతి (మార్కు 6:30-32)

నూతన నిబంధన రచయితలు తరచుగా గ్రీకు పదమైన 'అనపాయువొ' అనగా విశ్రమించుట. పని నుండి విముక్తి కలిగించు, ఏదైనా ఒక దానిని తాజాగాను, నూతనముగా ఉండేటట్లు చేయుట అనే భావమును ఇస్తుంది. ఈ మాటను మత్తయి 11:28లో "మీకు విశ్రాంతి కలుగజేతును" అని యేసు పలికిన మాటగా వ్రాయబడెను. 'అనపాయుట' అనే మాటను శరీరము యొక్క అలసటను తీర్చుటకు తీసుకొనే విశ్రాంతిగా ఉపయోగించారు (మత్తయి 26:45). పౌలు యొక్క స్నేహితులు తన యొద్దకు వచ్చునపుడు వారిని చూచి తనలో నూతన ఆత్మ నింపబడెను అనే భావమును ఇచ్చే విధముగా 'అనపాయుట' అనే మాటను ఉపయోగించెను (1కొరింథీ 16:18).

లూకా 23:56లో వ్రాయబడిన 'విశ్రాంతి' గ్రీకు పదమైన 'హెసిబాజో' నుండి వచ్చింది ఇక్కడ లూకా విశ్రాంతి దినమున తీసుకొనే విశ్రాంతిని ఉద్దేశించి వ్రాసాడు. యేసు సమాధిలో విశ్రమించియుండగా ఆయనను వెంబడించిన వారు సబ్బాతు దినమున విశ్రమించెను అని లూకా వ్రాసాడు (లూకా 23:56) హెసిబాజో అనగా ప్రశాంతముగా గడిపే సమయమును సూచిస్తుంది (1థెస్సలో 4:11) వారేమి అడ్డు చెప్పక నిశ్శబ్దముగా ఉన్నట్లు ఈ క్రియాపదము వాడబడినది (అపొ.కా.11:18).

దేవుడు తన కార్యములన్నిటిని ముగించి ఏడవ దినమున విశ్రమించెను అని హెబ్రీ 4:4లో వ్రాయబడెను. ఇక్కడ 'విశ్రమించెను' అని వ్రాయబడిన మాట 'కట్ పాజ్' అనే గ్రీకు క్రియాపదము నుండి వచ్చియున్నది. చేయుచున్న పనిని నిలిపివేసి విశ్రమించుట అనే భావము.

"తన యొద్దకు వచ్చి విశ్రాంతిని పొందుడి" అనే యేసు తనను వెంబడించిన వారిని ఉద్దేశించి మార్కు 6:30–32 చెప్పాడు. ఆయనను వెంబడించే వారు చేయవలసిన పని విస్తారముగా ఉన్నది. అయితే ఆయన ఆ పనిని ఆపమని ఎందుకు ఆజ్ఞాపించెను? పై వాక్యాలను మరొకసారి చదవండి.

"మీరు నా వెంబడిరండి. మీకు కొంత విశ్రాంతి అవసరము" (మార్కు 6:31). ఇక్కడ యేసు వారిని ఆహ్వానించుట లేదు. వారిని ఆజ్ఞాపించి యున్నాడు. ఆయనను వెంబడించేవారి

యొక్క ఆరోగ్యము విషయమై ఆసక్తిని చూపించాడు. యేసు తన శిష్యులను ఇద్దరిద్దరినిగా పంపించి తన పనిని చేయమని చెప్పెను (మార్కు 6:7) వారెంతో ఉద్రేకముతో ఆయన యొద్దకు తిరిగి వచ్చి వారి అనుభవములను పంచుకోవాలని ఆశపడుచున్నారు. (మార్కు 6:30) అయితే వారిని ముందుగా "విశ్రమించండి" అని ఆయన చెప్పెను. అనేకులు ఆయనను వెంబడించుట వలన వారికి ఆహారము తినుటకు కూడా సమయము లేకపోయెను అని మార్కు 6:3 సెలవిస్తున్నది. నవీన కాలములో కూడా అటువంటి అనుభవమే ఉంది. అయితే మన ఆరోగ్యమును కాపాడుకొనుటకు విశ్రాంతిని గైకొనుట అవసరమనియు, దానిని జ్ఞాపకముంచుకోవాలని ఆయన చెప్పుచున్నాడు.

గురువారం జూలై 1

## కయీను : విశ్రాంతిని కోల్పోయి సంచరించెను (ఆది 4:1-12)

**ఆది 4:1-12 చదువుడి. కయీను ఎందుచేత భూమి మీద సంచరించుచుండెను? (ఆది 4:12).**

దేవుడు హేబెలును మరియు అతడు తెచ్చిన అర్పణను అంగీకరించెను గాని కయీను తెచ్చిన అర్పణను అంగీకరించలేదు. కయీను తన హృదయములో దేవుని యెడల తప్పుడు అభిప్రాయముతో వచ్చెను గనుక అతడిని దేవుడు తిరస్కరించెను. జంతువును అర్పించుట ద్వారా కయీనుకు ఒక రక్షకుడు అవసరమని అది చూపించుచున్నది. అయితే కయీను, దేవుడు చెప్పినట్లు చేయక వేరొక అర్పణను అర్పించెను. పాపము విషయమై పశ్చాత్తాపము చెందుచున్నట్లు కయీను యొక్క అర్పణ చూపించుట లేదు. దేవుడు చెప్పినట్లు చేస్తే అది తన బలహీనతను అంగీకరిస్తున్నట్లు అవుతుందని కయీను భావించాడు. నేడు అనేక మంది ప్రజలు ఆవిధముగానే భావిస్తున్నారు. ఒక రక్షకుని గూర్చిన వాగ్దానమునందు నమ్మకముంచుటకు వారు ఇష్టపడుట లేదు. కయీను తన ఇష్ట ప్రకారము చేయాలనుకొని దేవుని యొద్దకు పొలము పంటలోని కొన్ని ఫలములతో వచ్చాడు. తన మంచి ప్రవర్తనకు అదొక సూచన అని కయీను అనుకున్నాడు' ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 72.

భూమి మీద సంచరించుచుండెదవని కయీనును గురించి దేవుడు తెల్పెను. (ఆది 4:12) భూమి మీద సంచరించుటకు దేవుడు కయీనును బలవంతము చేసెనా? లేదు. కయీను అనుభవించిన శ్రమలకు అతడే కారణమయ్యాడు. అతడు అవిధేయత చూపించాడు కాబట్టి అతడు సంచారకుడుగా మిగిలిపోయాడు. కయీనుకు దేవునిలో విశ్రాంతి దొరకలేదు.

"అంగీకరించబడెను" (ఆది 4:4) అనే మాటకు నిశితముగా పరిశీలించెను.

సావధానముగా ఆలోచించెను అనే భావము కూడా ఇమిడియున్నది. ఈ వాక్యములో దేవుడు నిజముగా చూస్తున్నది "హృదయమును" అని అర్థమగుచున్నది. కయీను యొక్క హృదయమును దేవుడు చాలా లోతుగా పరిశీలించాడు కావున అతడు తెచ్చిన అర్పణను ఆయన తిరస్కరించెను. యేసు న్యాయాధిపతిగా తన కడవరి కాల పరిచర్యలో ప్రతి వారి హృదయాలను సోదా చేయబోవుచున్నాడు.

**తన హృదయములో ఉన్న పాపమును బట్టి దేవుడు తన తీర్పును ఇచ్చినపుడు కయీను ఏవిధంగా భావించాడు? (ఆది 4:13-17 చదువుడి).**

మనము దేవుని సన్నిధి నుండి పారిపోయినప్పుడు విశ్రాంతిని కనుగొనలేము. ఈ కొరతను విస్తారమైన పనిని కల్పించుకొనుట ద్వారాను మరియు ఇతర మార్గముల ద్వారా తీర్చుకోవాలని ప్రయాసపడుతూ ఉంటాము. కయీను ఒక పట్టణమును నిర్మించెను. అనేకమంది పిల్లలు కలిగారు. ఇవేమీ చెడ్డ విషయాలు కాదు. అయితే దేవుని కొరకు పనిచేయనిచో మన శ్రమంతా ప్రయోజనము లేనిదిగా ఉంటుంది.

**మన పాపాలు తరచుగా శ్రమలను ఎదుర్కొనే విధముగా నడిపిస్తాయి. ఆ గాయమును మాన్పుటకు యేసు అనుగ్రహించే క్షమాపణ ఏ రీతిగా సహాయపడును?**

**శుక్రవారం** **జూలై 2**

## అదనపు అధ్యయనము

"యేసు ఈ లోకములో జీవించిన కాలములో యూదయ మత బోధకులు ఎల్లప్పుడు విస్తారమైన పని కలిగియున్నట్లు ప్రజలను నమ్మించాలనే ప్రయత్నంలో ఉండేవారు. మత బోధకులు చాలా భక్తిపరులని ప్రజలు నమ్మేవారు. మత బోధకులు దేవుని మీద ఆధారపడేవారు కాదు. వారి మంచి కార్యాలనే నమ్ముకొని, అవే వారిని పవిత్రపరచుననుకొని వారి మనస్సులు దేవునికి దూరముగా ఉండేవి. అదే ప్రమాదము నేడు మనము కూడా ఎదుర్కొనుచున్నాము. దేవునికి ఎంతో పనిచేస్తున్నాము. చేసే పనిలో మనకు విజయ శాతం ఎక్కువగానే ఉంటుంది. అయితే మనము మానవ ప్రణాళికలపై నమ్మకము పెట్టుకొనే ప్రమాదములో ఉంటున్నాము. జీవితాలలో స్వల్ప ప్రార్థన మరియు స్వల్ప విశ్వాసము చోటు చేసుకుంటుంది. దేవునిపై ఆధారపడి జీవించాలనే విషయాన్ని యేసు యొక్క అనుచరులు మరచిపోయే ప్రమాదములో పడి పోవుచున్నారు. మంచి ప్రవర్తన కలిగియుండాలని ఎంతో ప్రయాసపడుతుంటాము. ఆ మంచి ప్రవర్తన మనలను రక్షించలేదు. ఆత్మలను రక్షించుటకు ప్రయాసపడవలసి యున్నాము. అయితే అదే సమయములో దేవుని గూర్చి ధ్యానించుటకు, ప్రార్థించుటకు,

బైబిలు చదువుటకు మనము సమయమును కేటాయించవలసియున్నది. యేసు యొక్క ప్రేమ మరియు కృపను బట్టి మన సేవ ఫలించాలని దేవున్ని అడగాలి. అపుడు ఆ సేవ ఇతరులకు దీవెనకరముగా ఉంటుంది" –ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 362.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. నీ జీవితములో ఎల్లపుడు పని భారముతో ఒత్తిడికి లోనవుచున్నావా? అందరికి అన్ని వేళల అందుబాటులో ఉండాలనే భావముతో సతమతమవుచున్నావా? ఈ తప్పుడు భావాలతో ఉన్నపుడు మన హృదయాలను దేహములను, మన ఆత్మలను అలసిపోయేటట్లు చేసి అనారోగ్యానికి గురవుతాము. అలసిపోయిన వారికి మీ ప్రాంతీయ సంఘము ఏవిధంగా విశ్రాంతిని అనుగ్రహించే స్థలముగా సహాయపడగలదు?

2. దేవుని కొరకు మంచి కార్యాలు చేయుట కొరకు విస్తారమైన పని కల్పించుకొనుచున్నామా? మార్కు 6:30–32 చదువుడి. ఏ గుణపాఠాలను ఆ వాక్యాలు అందిస్తున్నాయి?

3. గత కాలముతో పోల్చి చూస్తే నేడు ప్రతీది వేగముగా పనిచేయుచున్నవి. అంత వేగముగా జరుగుచున్నను ఇంకా ఎందుచేత మనము ఒత్తిడికి గురి అవుచున్నాము? దేవుడు పది ఆజ్ఞలలో విశ్రాంతి దినమునకు సంబంధించిన ఆజ్ఞను పొందుపరచుటలో నీవేమి చూస్తున్నావు?

4. మానవ జాతి పాపము చేయకముందే దేవుడు విశ్రాంతిని అనుగ్రహించెను. ఈ విషయము మనకు ఎట్టి పాఠమును బోధిస్తుంది?

❖❖❖